### పార్టీకోసం కష్టపడే వారికి వనమా నాయకత్వంలో

# సముచిత స్థానం



- రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా సాంబశివరావు నియామకం హర్షణీయం
- నిబద్ధత.. నిరాడంబరత గల నాయకుడు సాంబశివరావు
- పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు తప్పకుండా వస్తాయి
- ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ
- రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా సాంబశివరావు ప్రమాణ స్వీకారం
- అభినందనలు తెలిపిన కొల్లు పద్మ

**శామ్, ఆగస్టు19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని, రైతు సమన్వయ సమితి లక్ష్మీదేవిపల్లి మండల కన్వీనర్‌గా సాంబశివరావు నియామకం హర్షణీయ మని, నిబద్ధత.. నిరాడంబరత గల నాయకుడు వట్టికొండ సాంబశివరావు అని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు తప్పకుండా వస్తాయని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లె మండలం రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌గా ఎన్నికైన శ్రీనగర్ కు చెందిన వట్టికొండ సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ వట్టికొండ సాంబశివరావుకు పూల బొకే అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొల్లు పద్మ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపిస్తూ పార్టీని నమ్ముకున్న వారికి సమచిత స్థానం కల్పిస్తున్న ఘనత కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకే దక్కిందన్నారు.

శ్రీనగర్ ప్రాంతానికి చెందిన సాంబశివరావు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్‌గా పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అంకుటిత భావం, నిస్వార్ధంగా సేవ చేసే స్వభావం, పార్టీ కోసం కట్టుబడి పని చేసే అంకితభావం ఉన్న వట్టికొండ సాంబశివరావుకు రైతు సమన్వయ సమితి లక్ష్మీదేవిపల్లి మండలం కన్వీనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వినోద్, లక్ష్మీదేవిపల్లి మండలం కోఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి, ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి భూక్య స్వాతి, ఎంపీటీసీలు రామ్మూర్తి, శ్రీనగర్ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





### కొత్తగూడెం నియోజకవర్గ

## ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎడవల్లి దరఖాస్తు

**గాంధీ భవన్‌లో రూ.50వేల డిడి అందజేత**

**శామ్, ఆగస్టు19(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్ గాంధీభవన్‌లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖస్తు మరియు 50 వేల రూపాయల దరఖస్తు రుసుము డిడి రూపంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో తాను పోటీలో ఉంటానని, కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పిసిసి, ఏఐసిసి అదేశనుసారం పిలుపునిచ్చిన ప్రతి ఒక్క కార్యక్రమము చేసుకుంటూ నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకి కృషి చేశానని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత యాభై సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గంకి చెందిన వారికి టికెట్ ఇవ్వడం జరుగుతుందని, కొత్తగూడెం నియోజకవర్గంలో బీసీ సమాజిక వర్గం ఎక్కవ అని, తనకు టికెట్ ఇస్తే గెలుపు అనేది నల్లేరు మీద నడకల ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అనునిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి ఏమి సమస్య వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించుకుంటూ ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూనే ఉన్న కాంగ్రెస్ టికెట్ తనకు వస్తుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచు పల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



# చర్చల పేరుతో ప్రభుత్వం కాలాయాపన

- రెండో ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ డిమాండ్పై వెనుక్కుతగ్గం
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం



**శామ్, ఆగస్టు19(కెరటం ప్రతినిధి)**

రెండో ఏఎన్ఎంల ప్రధాన డిమాండ్లైన క్రమబద్ధీకరణ అంశాపై స్పష్టత ఇవ్వకుండా చర్చల పేరుతో కాలాయాపన చేస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తగదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఏఐకెఎస్ జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాధం అన్నారు. రెండో ఏఎన్ఎంలు కలెక్టరే ఎదుట చేపట్టిన సమ్మె నిరసన శిభిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సార్లు యూనియన్, ఉద్యోగ ప్రతినిధులతో చర్చలు జరిపిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రమబద్ధీకరణ డిమాండపై ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని, ఇతర అంశాలపై కూడా స్పష్టమైన హామీ ఇవ్వకుండా పరిష్కారానికి కృషి మాత్రమే చేస్తామని హామీ ఇవ్వడ మేంటని ప్రశ్నించారు. వేతనాల పెంపు హామీ సరిపెట్టుకునే ప్రసక్తే లేదని, ప్రధాన డిమాండైన క్రమబద్ధీకరణపైనే రెండో ఏఎన్ ఎంలు నిరవధిక సమ్మెకు పూనుకున్నా రని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. భీమా, చట్టపర మైన సదుపాయాలు కల్పించే భాధ్యత ప్రభుత్వానిదేనని, వాటిని పరిష్కరిస్తామని హెల్త్ డైరెక్టర్ హామీ ఇస్తూ సమ్మెను నీరుగార్చే కుట్రలు చేస్తున్నాడన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న ప్రస్తుత పరిస్థితిలో రెండో ఏఎన్ఎంల సేవలు అత్యవసరమని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని, మొండిగా వ్యవహరిస్తే ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడే పరిస్థితులు ఏర్పడతాని ప్రభుత్వం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్రా వు, సిబ్బంది ఎండి. సజ్జుబేగం, ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాల నాగమ్మ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

### నంబర్ ప్లేటు లేని వాహనాలపై

# ట్రాఫిక్ ఎస్సై ప్రత్యేక నజర్

**నేడు ఉచితంగా నంబర్ ప్లేట్‌ల ఏర్పాటు**

**శామ్, ఆగస్టు19(కెరటం ప్రతినిధి)**

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాదారులు స్వయంగా నంబర్ ప్లేట్ తెచ్చి వాహనానికి బిగించేలా కౌన్సిలింగ్ ఇస్తున్నారు. శనివారం సుమారు 50 వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్సై కె నరేష్ వాటి యజమానులు అసలు నంబర్ ప్లేట్ వాడ కపోవడానికి చెబుతున్న కారణాల్లో వాస్తవం ఎంత ఉందనే విషయంపై దృష్టి పెట్టారు. గత 15 రోజులుగా కొత్తగూడెంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్యాంపరింగ్ నంబర్ కలిగిన వాహనాలు, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా తాత్కాలిక నంబర్‌తో తిరుగుతున్న వాహనాలను బండ్లను తన సిబ్బందితో కలిసి ట్రాఫిక్ ఎస్సై నరేష్ పట్టుకుంటున్నారు.

**నేడు నంబర్ ప్లేట్ లను ఉచితంగా అందిస్తాం**



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద నంబర్ ప్లేట్ లేని వాహనాలకు ఉచితంగా నంబర్ ప్లేట్ లను అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్టు కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కె నరేష్ తెలిపారు.